
నేటి దినపత్రిక
# సూర్య
మంగళవారం
25 జూన్ 2024
పేజీలు 8
ప్రకాశం
బాపట్ల



## చెవిరెడ్డి అవినీతి అక్రమాలను
# బయటకు తీస్తాం

- తక్కువ లీజుతో ఒంగోలు ఆర్టీసి స్థలంలో అక్రమ కట్టడాలు
- రాష్ట్రవ్యాప్తంగా 17 చోట్ల ప్రభుత్వ భూములపై కన్ను
- సిఎంఆర్ ఇన్‌ఫ్రా పేరుతో ప్రభుత్వ ఆస్తులు లూటీ
- ఒంగోలు ఆర్టీసి స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే దామచర్ల, జనసేన షేక్ రియాజ్
- వెంటనే పనులు నిలుపుదల చేయాలని ఆర్టీసి అధికారులకు ఆదేశం

**ఒంగోలు, మేజర్‌న్యూస్ :**
ప్రభుత్వ స్థలాలు, ప్రజల ఆస్తులను కబ్జా చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ హెచ్చరించారు. ఒంగోలు ఎంపిగా పోటీ చేసి ఓడిపోయిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తన తనయుడు లీజు పేరుతో ఒంగోలు ఆర్టీసికి చెందిన స్థలాన్ని కాజేయాలని చూసిన ప్రయత్నాన్ని టిడిపి, జనసేన అడ్డుకుంది. ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌తో కలిసి లీజు స్థలాన్ని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ పరిశీలించారు. **మిగతా 3లో...**

## మాగుంట .. అనే నేను

**5వ సారి ఒంగోలు పార్లమెంట్ సభ్యునిగా మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రమాణ స్వీకారం**

**ప్రకాశంతో విడదీయలేని మాగుంట రాజకీయ ప్రస్థానం**

**మాగుంటకు అభినందనలు తెలిపిన కూటమి ప్రజాప్రతినిధులు, నేతలు, మాగుంట అభిమానులు**



**ఒంగోలు, మేజర్‌న్యూస్:**
మాగుంట శ్రీనివాసరెడ్డి అను నేను.... అంటూ 5వ సారి ఒంగోలు పార్లమెంట్ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మాగుంటకు అభినందనలు వెల్లు వెత్తాయి. ఎన్డీయే కూటమి ప్రజా ప్రతినిధులు, నేతలు, అభిమానులు అభి నంద నలు తెలియ జేశారు. ప్రకాశం జిల్లాతో మాగుంట కుటుం బానికి విడదీయరాని అనుబంధం ఉంది. మాగుంట సుబ్బా రామిరెడ్డితో జిల్లాలో ప్రారంభమైన మాగుంట కుటుంబ రాజకీయ ప్రస్థానం... తమ్ముడు మాగుంట శ్రీనివాసరెడ్డి కొనసాగిస్తూ ప్రకాశం ప్రజల మన్ననలు అందుకుంటూ వచ్చారు. పార్టీలకు అతీతంగా మాగుంట కుటుంబానికి అభిమానులు ఉండటం విశేషం. అందుచేతనే ప్రత్యర్థులు ఎలాంటి రాజకీయాలు చేసినా మాగుంట కుటుంబం వెంట జిల్లా ప్రజలు **మిగతా 3లో...**

# వైకాపాకు విధ్వంసం తప్ప అభివృద్ధి తెలీదు

**విధ్వంసం అధిగమిస్తూ అభివృద్ధి వైపు ప్రజా ప్రభుత్వం**

**ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రజా నాయకుడు చంద్రబాబు**

**అధికారులతో కలసి డ్రైవింగ్ స్కూల్ స్థలాన్ని పరిశీలించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**





దర్శి మేజర్‌న్యూస్:
రాష్ట్రాన్ని గత ఐదు సంవత్సరాలు పరిపాలించిన వైకాపా, ఆ పార్టీ నాయకులకు విధ్వంసం, వారి అభివృద్ధి తప్ప ప్రజలు అభివృద్ధి పట్టాదాని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి లో జాతీయ డ్రైవింగ్ స్కూల్ ఏర్పాటు చేయు స్థల ని అధికారులుతో కలసి పరిశీలించారు. ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ పనులు తిరిగి పునర్ ప్రారంభించుటకు ప్రస్తుతం ఉన్న డ్రైవింగ్ స్కూల్‌ని డా. గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్ సాగర్ పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ వైసిపి విధ్వంసకాండకు దర్శి డ్రైవింగ్ స్కూల్ ఒక నిదర్శనం అన్నారు.విధ్వంసాన్ని అధికమిస్తూ అభివృద్ధివైపు మన ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తుంది అనడానికి నిదర్శనమే దర్శి డ్రైవింగ్ స్కూలుకు ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే నిధుల మంజూరు స్పష్టమవుతుంది విజన్ ఉన్న నేత ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మాట నిలుపుకునే ప్రజా నాయకుడు ముఖ్యమంత్రిగా ఎన్నికైతే ప్రజలకు ఇలానే మేలు జరుగుతుందని అర్థం చేసుకోవాలి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో తొలి అభివృద్ధి సంతకం దర్శిలో అభివృద్ధికి మార్గదర్శకం కావడం నాకెంతో ఆనందంగా ఉందని ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు 2016లో 20 ఎకరాల భూమిని శివాజీ నగర్‌లో కేటాయించి దక్షిణ భారతదేశంలో అతిపెద్ద ఇంటర్నేషనల్ డ్రైవింగ్ శిక్షణ కేంద్రం మరియు రీసెర్చ్ సెంటర్ ను ప్రారంభించారు. కొంత పనులు కూడా జరిగాయి ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ డ్రైవింగ్ స్కూలు పట్ల నిర్లక్ష్యం వహించారు పట్టించుకోలేదు గాలికి వదిలేశారు.అంటే దర్శి ప్రజల అభివృద్ధి వారికి పట్టదని ఈ డ్రైవింగ్ స్కూలు శిలాఫలకాల విధ్వంసం చూస్తే అర్థమవుతుంది. అందుకే మన ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే ఆనాడు ఎన్నికల ప్రచార సభలో నేను దరిశి ప్రజల పక్షాన చంద్రబాబుని అనేక సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగింది. అందులో దర్శిలో నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపే అతిపెద్ద ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ పనులు తిరిగి పునర్ ప్రారంభించి ఉపాధి కల్పించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడిన వెంటనే దర్శి ప్రజల సమస్యను తన సమస్యగా భావించి 18.5 కోట్లు నిధులు విడుదల చేస్తున్నట్లు సంబంధిత రవాణా శాఖ మంత్రిమడింపల్లి రాంప్రసాద్ రెడ్డి తొలి ఫైల్ పై సంతకం చేయడం నాకెంతో ఆనందంగా ఉందన్నారు. **మిగతా 3లో...**

## సముద్ర స్నానాలు అనుమతి లేదు

**-బాపట్ల రూరల్ పోలీస్**



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం సూర్య లంక సముద్రతీరం లో వచ్చు యాత్రికుల భద్రతా రీత్యా సముద్ర స్నానాలను నిషేధించారు బాపట్ల రూరల్ పోలీస్. పర్యాటకంగా ఎంతో ప్రసిద్ధి చెందిన సూర్యలంక తీరానికి యాత్రికులు సెలవు దినాల్లో ప్రత్యేకించి శని ఆదివారాల్లో ఆహ్లాదంగా గడపటానికి కుటుంబ సమేతంగా, స్నేహితులతో, బంధువులతో వస్తూ ఉంటారు ఈ క్రమంలో స్నానమాచరించేటప్పుడు అలలు ఉద్రిక్తతకు ప్రమాదవశాత్తు మునిగిపోవడం జరుగుతుందని ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని వాతావరణ పరిస్థితులు సరిలేక సముద్రం ఉధృతంగా ఉండటం వెంట వెంటనే ప్రమాదాలు జరుగుతున్నందున ప్రజల రక్షణ కొరకు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు వాతావరణం అనుకూలించేంతవరకు సముద్రంలో స్నానమాచరించడానికి అనుమతి లేదని ఆంజనేయ స్వామి గుడి వద్ద బార్కెట్లు అడ్డంపెట్టి యాత్రికులను వెళ్ళనీకుండా విధులు నిర్వహిస్తూన్నారు రూరల్ పోలీస్.

## కార్యకర్తలతో పనబాక ఆత్మీయ సమావేశం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గం, పిట్టల వాని పాలెం మండలం ఖజీపాలెం పంచాయితీ గడ్డం వారి పాలెం గ్రామంలో నూతన సీయోను ప్రార్ధన మందిరం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా తెదేపా జాతీయ నాయకురాలు మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి హాజరవుటకు వెళుతున్న తరుణంలో మార్గమధ్యంలో గల బాపట్ల పటేల్ నగర్ ఫస్ట్ లైన్ నందు లేళ్ల వెంకటప్పయ్య నాయుడు అపార్ట్మెంట్ నందు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గోలపల శ్రీనివాసరావు, ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు, మెండు నిశాంత్, చేజర్ల నారాయణరెడ్డి, లేళ్ళ వెంకటప్పయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ ప్రతిష్టోత్సవము



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం కొండు బొట్లపాలెం గ్రామంలో శ్రీ కొండలమ్మ గుడి దగ్గర వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ మహాలక్ష్మి, శ్రీ వరసిద్ధి వినాయక, శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ సముదాయం. శ్రీవారి ప్రతిష్ట జరిగి సంవత్సరం కాలం సందర్భంగా గ్రామ అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి కాంక్షిస్తూ సర్వజనులు సుఖసంతోషాలతో ఉండాలని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు డాక్టర్ ఉమా రెడ్డి వెంకటేశ్వర్లు ఎమ్మెల్సీ, వారి కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ, గ్రామ ప్రజల అందరి సహకారంతో స్వామివారికి ఉదయం పంచామృత ఆరాధన, అగ్ని ప్రతిష్టాపన,విశేష హొమం, పూర్ణాహుతి ప్రప్రదమ ప్రతిష్ఠోత్సవ విశేష దివ్య కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగినది. కొండు బట్లపాలెంలో మొట్ట మొదటి శ్రీ వెంకటేశ్వర స్వామి గ్రామోత్సవం, ఏకాంత సేవ లో భక్తులు వేలాదిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నారాయణం వెంకట కిరణ్ కుమార్, నల్లూరి పాంచజన్య కృష్ణమాచార్యులు, ఆలయ పాలకవర్గం, భక్తులు పాల్గొన్నారు.

# బాపట్లలో అధ్వానంగా పారిశుధ్యం





బాపట్ల టౌన్, మేజర్ న్యూస్:బాపట్ల పట్టణంలో పారిశుధ్యం అధ్వానంగా మారింది.వివిధ ప్రాంతాలలో రోజుల తరబడి రహదారుల్లో చెత్త తొలిగించకపోవడంతో రహదారులు చెత్త కంపు కొడుతోంది.కొందరు కార్మికులు ఎంతో కష్టపడి పనిచేస్తున్నప్పటికీ కొందరు కార్మికులను మున్సిపల్ అధికారులు వసూళ్లకు, మెస్త్రులుగా పెట్టుకొని కొందరి చేత పని చేయించ కుండా జీతాలు చెల్లిస్తున్నారు.పట్టణంలో ఎక్కడ చూసి నా చెత్త దర్శనమిస్తుంది.ఇప్పటికే సచివాలయల ద్వారా కార్మికులను పర్యవేక్షణ చేసే విధంగా పారిశుధ్య కార్యదర్శులు ఉండగా వారితో పాటు కొందరు కూలీలను ప్రత్యేకంగా మేస్త్రులుగా ఏర్పాటు చేసుకొని పరిశుద్ధాన్ని మెరుగుపరచకుండా అధ్వానంగా ఉంచుతున్నారు. కొందరు కార్మికులు మాత్రం తమతో పాటు పనులు చేయాల్సిన కార్మికులు తమపై పెత్తనం చేస్తూ పని చేయకుండా వారి భారాన్ని కూడా మా పై వేస్తున్నారని అందు కారణంగానే పారిశుధ్య పనులు పూర్తిస్థాయిలో జరగడంలేదని వాపోతున్నారు. పురపా లక సంఘం కార్యాలయంకు అనుకొని గత నెల రోజు లుగా చెత్త నిల్వ ఉన్నప్పటికీ తీయకుండా ఉండడంతో పక్కనే ఉన్న వార్డు సచివాలయం కు వచ్చే ప్రజలు చెత్త కంపుతో వాళ్ళు అల్లడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెత్తను తొలగించి పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని ప్రజలు కోరుతున్నారు.

# మలేరియా నివారణ మహోత్సవం





బాపట్ల మేజర్‌న్యూస్: మలేరియా వ్యతిరేక మాసరోత్సవము లో భాగంగా వర్షాకాలం ప్రారంభం అయినందున సీజనల్ వ్యాధులు అయినటువంటి జాతీయ కీటక జనత వ్యాధులు అనగా దోమ కాటు వలన వచ్చే మలేరియా , డెంగ్యూ, చికెన్ గునియా, బోదకాలు, మెదడువాపు వంటి వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తగా బాపట్ల పట్టణంలో ఉన్న అన్ని ప్రభుత్వ వసతి గృహముల యందు దోమల నివారణ కొరకు మాలాథియాన్-25% అనే ఇన్సెక్టిసైడ్ కీటక నాసికారి పౌడర్ ను నీటిలో కలిపి స్థిరప్ పంపు ద్వారా 1: 5 నిష్పత్తిలో అన్ని హాస్టల్లో ఇండోర్ రేసిడ్యువల్ స్ప్రేయింగ్ ను జిల్లా మలేరియా కార్యాలయ సిబ్బంది బాపట్ల పట్టణ సబ్ యూనిట్ అధికారి మహమ్మద్ యూసఫ్ షకీల్, బాపట్ల పట్టణ హెల్త్ సూపర్వైజర్ జాగుంట రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించబడినది. అదే విధముగా వసతి గృహములో ఉన్నటువంటి వంటశాలలను పరిశీలించి ఆహార పదార్థాలు పై ఈగల వాడకుండా మూతలు, త్రాగునీటిని క్లోరినేషన్ చేయుట, హాస్టల్ పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా దోమల యొక్క ఆవాసాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవలసినదిగా సంబంధిత హాస్టల్ వార్డెన్ వారికి ఆరోగ్య జాగ్రత్తలు, హాస్టల్ యందు విద్యార్థిని విద్యార్థు ఎవరికైనా జొరు లక్షణాలు గానీ లేదా వాంతులు, విరోచనాలు, డయోరియా, అతిసార వ్యాధి, పచ్చకామెరులు, నీళ్ల విరోచనాలు వంటి అనారోగ్య లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే ఆరోగ్య కార్యకర్త లేదా ఆశా కార్యకర్తకు తెలియపరచి రక్త పరీక్షలు జరిపించి వైద్య చికిత్సలు చేయించవలసినదిగా తగు సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా కార్యాలయ సిబ్బంది బాపట్ల వారు పాల్గొన్నారు.

## ఎంపీడీవో శేషగిరిరావుకు సత్కారం



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో భాగంగా నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా పనిచేసిన వేమూ రు ఎంపీడీవో శేషగిరిరావు,ఎన్నికల ప్రవర్తనా నియమావళి సక్రమంగా అనుసరించి నందుకుగాను,జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అభినందన పత్రం అందుకున్నారు.ఈ మేరకు సోమవారం వేమూరు మండల శాఖ అధికారులు ఎంపీడీవో శేషగిరిరావును స్థానిక కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయనకు దుశాలవాలు కప్పి, మొమెం టోను అందజేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది. ఎంఈఓ లు, మండల వ్యవసాయ శాఖ అధికారి, ఇతర అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వరహాపురం ఛానల్ కు సక్రమంగా సాగునీరందించాలి



వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: వరహాపురం ఛానల్ కు సక్రమంగా సాగునీరు సరఫరా అయ్యే విధంగా కాల్వలను పూడిగ తీయించాలని కుచ్చెళ్ళపాడు సర్పంచి మరియు తెలుగుదేశం నాయకులు ఎమ్మెల్యే ఆనందబాబు కు విజ్ఞప్తి చేశారు.సోమవారం కూచిపూడి ఇరిగేషన్ కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశం సందర్భంగా గ్రామ సర్పంచ్ గాజులవెంకట సుబ్బయ్య, మాజీ సర్పంచ్ తాడికొండ సుధీర్ బాబు,మాజీ ఉపసర్పంచ్ తులం రమేష్,ఆంజనేయులు,ఎమ్మెల్యే ఆనంద బాబు ను కలిసి వరహాపురం ఛానల్ పరిస్థితులను వివరించారు. కాల్వ పూడిక తీయకపోవడం వల్ల,కట్టల బలహీనపడటం వల్ల కాలువకు సరిపడా సాగునీరు ఇవ్వడం లేదని, కాలువ చివరి భూములకు సాగునీరు అందక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు.తక్షణం కాలు మరమ్మతులు చేపట్టి రైతులకు సాగునీరు సక్రమంగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎమ్మెల్యే ఆనందబాబు వరహాపురం ఛానల్ తక్షణం మరమ్మతులు చేపట్టి సాగునీరు సక్రమంగా సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు వారు పేర్కొన్నారు.

## అగ్ని ప్రమాదంలో రూ.2 లక్షలు ఆస్తి నష్టం



నగరం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నగరం యాదవపాలెంలో 10 ఎక రాల గడ్డివాము, పూరిల్లు, పశువులపాక కాలి బూడిదైన సంఘటన చోటుచేసికొంది. సోమవారం గ్రామానికి చెందిన దబ్బకూటి కోటయ్యకు చెందిన ఆస్తి దగ్ధం కారణంగా సుమారు 2 లక్ష రూపాయిలు ఆస్తి నష్టం వాటిల్లినట్లు గ్రామస్తులు తెలిపారు. టపాసులు పేల్చే క్రమంలో తొలుత గడ్డివాముపై నిప్పురవ్వలు పడి మంటలు వ్యాపిం చటంతో ప్రక్కనే ఉన్న శాంతి నికేతన్ విద్యార్థులు చూసి మంటలను అదుపు చేస్తున్న క్రమంలో రేపల్లె అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తెచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు.

# విద్యార్థులతో -హెన్రి ట్రూప్ ముఖాముఖి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఎన్ ఏ ఎస్ ఏ నేషనల్ ఏరోనాటికల్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ లో ప్రోగ్రాం సైంటిస్ట్ గా తన బాధ్యతను నిర్వహిస్తున్న హెన్రీ ట్రూప్ ఐలవరం విద్యార్థులతో ఇంట్రాక్ట్ అయ్యారు.ఆయన విద్యార్థులు అడిగిన పలు ఛాలెంజింగ్ ప్రశ్నలకు సవివరంగా సమాధానమిచ్చారు.వాటిలో ముఖ్యంగా మార్స్ గ్రహంపై ఎన్ ఏ ఎస్ ఏ ప్రయోగించబోతున్న మానవ సహిత స్పేస్ మిషన్ ను ఏలియన్స్ మనుగడ ఎక్సో ప్లానెట్స్ పై ఉన్న సందేహాలు స్పేస్ టెక్నాలజీ లో ఉన్న విద్యా,ఉద్యోగ అవకాశాల పై ఆయన విద్యార్థులకు సవీచారంగా వివరించారు.ఈ కార్యక్రమంలో భారత కాలమానం ప్రకారం గం2.45 నిమిషాలకు ప్రారంభమై సుమారుగా గంటసేపు కొనసాగింది.ఈ కార్యక్రమాన్ని ప్రాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు పచ్చారు హరికృష్ణ నిర్వహించారు.ఆయన శాస్త్రవేత్తలతో నెల రోజుల క్రితమే అపాయింట్మెంట్ తీసుకున్నారు. సహజంగా గ్రామీణ పాఠశాలలోని విద్యార్థులకు ఇటువంటి అవకాశం లభించటం అరుదు,అలాంటిది ఐలవరం పాఠశాల విద్యార్థులకు ఇటువంటి మంచి అవకాశం లభించటం ఎంతో గర్వకారణమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాచర్ల మోహనరావు అభిప్రాయపడ్డారు.ఆయన పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# చెవిరెడ్డి అవినీతి అక్రమాలను బయటకు తీస్తాం



మొదటి పేజీ తరువాయి

ఆర్టీసి అధికారులతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సిఎంఆర్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఆయన తనయుడు అర్పిత్‌రెడ్డిలు ఒంగోలు ఆర్టీసికు సంబంధించిన 40 సెంట్లు భూమిని కేవలం అతి తక్కువ ధర రూ 2 లక్షల 33 వేలుకు లీజుకు పాడుకున్నారన్నారు. అడ్డదారుల్లో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్నారు. ఇక్కడే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో 17 చోట్ల ఇలాంటి లీజుల పేరుతో ప్రభుత్వ భూములను కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలియజేశారు.చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అవినీతి గుట్టును త్వరలోనే బట్టబయలు అవుతొందన్నారు. పనులు వెంటనే ఆపాలని ఆర్టీసీ ఆర్ఎంకు ఆదేశించినట్లు తెలియజేశారు. ప్రభుత్వ స్థలాలు, ప్రజల ఆస్తులను ఎవ్వరైనా కబ్జాలకు పాల్పడితే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ మాట్లాడుతూ త్వరలో చెవిరెడ్డి చీకటి కోణం బయటకు రానుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలియజేశారు. ప్రభుత్వ భూములు, ప్రజల ఆస్తులను పరిరక్షణ కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎవ్వరైనా ప్రభుత్వ భూములను కబ్జాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని షేక్ రియాజ్ హెచ్చరించారు. ఎమ్మెల్యే దామచర్ల వెంట రియాజ్‌తో పాటు టిడిపి, జనసేన నేతలు, వీర మహిళలు, కార్యకర్తలు ఉన్నారు.

## వైకాపాకు విధ్వంసం తప్ప అభివృద్ధి తెలీదు

మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, రవాణా శాఖామంత్రిలు రాంప్రసాద్ రెడ్డి కి, జిల్లా మంత్రివర్యులు బాల వీరాంజనేయ స్వామి కి, మా బాబాయి గొట్టిపాటి రవి కి, పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాస్ రెడ్డి కి దర్శి అభివృద్ధిలో తొలి అడుగుగా డ్రైవింగ్ స్కూలుకు నిధులు కేటాయించడం పట్ల మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మన ప్రజా ప్రభుత్వంలో దర్శి సమస్యలను పరిష్కరించేందుకు ముందుండి పనిచేస్తానని మరొక్కసారి హామీ ఇస్తున్నాను. ఈ డ్రైవింగ్ స్కూల్ ద్వారా ప్రత్యక్షంగా దాదాపు 1000 మందికి దర్శి ప్రాంతంలో ఉపాధి లభిస్తుందని అదేవిధంగా పరోక్షంగా వందలాదిమందికి ఈ డ్రైవింగ్ స్కూలు పూర్తయితే అవకాశాలు ఉంటా యన్నది అర్థమవుతుంది. ఇలా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్లేందుకు ప్రభుత్వం ద్వారా నేను ప్రజలకు జవాబుదారీగా పనిచేస్తాను అధికారులు కూడా ఎంతగానో సహకరిస్తున్నారు. అభివృద్ధిలో ఇది ఒక ఒక ఆరంభం మాత్రమే ఆనాడు ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం దర్శి అభివృద్ధి కోసం ముందుండి పని చేస్తానని మరొక్కసారి ప్రజలందరికీ తెలియజేస్తున్నా ను అని గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కడియాల లలిత్ సాగర్, ఆర్ %డి%బి డి.ఈనాగార్జున, దర్శి ఎం.వి.ఐ రవి కుమార్, జె.ఈ లు మంజూష,ప్రవంతి, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మున్సిపల్ కౌన్సిలర్ దారం సుబ్బారావు, నియోజకవర్గంలోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 26న డా. వంకాయలపాటి రామకృష్ణ సంస్మరణ సభ



ఒంగోలు, మేజర్‌న్యూస్: మంగి గేయ కావ్యం సృష్టికర్త, సత్తెనపల్లి మండలం సమగ్ర చరిత్ర, సాహితీ ప్రకాశిని, దాసరులు - విశిష్టాద్వైతము, వసివాడిన పసి మొగ్గలు, గరళ కంఠునిపదాలు తదితర గ్రంథాల రచయిత,గొప్ప వ్యాఖ్యాత, విద్వాంసుడు ,వినయ సంపన్నుడు, ఉత్తమ ఉపాధ్యాయుడు అయిన డా. వంకాయలపాటి రామకృష్ణ సంస్మరణసభ ఒంగోలులోని హౌసింగ్ బోర్డు కాలనీలో మహిళాభ్యు దయ సమితి కార్యాలయంలో 26వ తేదీ సోమవారం సాయం త్రం ఐదు గంటలకు కళామిత్ర మండలి (తెలుగు లోగిలి) నరసం ఆధ్వర్యంలో జరుగు తుందని కళామిత్రమండలి జాతీయ అధ్యక్షులు డా.నూనె. అంకమ్మరావు, నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం (నరసం) గౌరవాధ్యక్షు రాలు తేళ్ల అరుణ ఒకప్రకటనలో తెలిపారు. ఈసభలో యన్.టి.ఆర్.కళాపరిషత్ అధ్యక్షులు ఈదర హరిబాబు, ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవాధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు, నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డా.నాగ భైరవ ఆదినారాయణ నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి, శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు, ప్రరస గౌరవాధ్యక్షులు మిడసల మల్లికార్జునరావు, కోశాధికారి డా. సంతవేలూరి కోటేశ్వరరావు, యువ కవయిత్రి బీరం అరుణ తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కవులు, రచయితలు, కళాకారులు పాల్గొని సభను విజయవంతం చేయాలని వారు కోరారు.

## అసమానతలు తావులేని సమానత్వ యూనిఫామ్ డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి

పిట్లలవానిపాలెం, మేజర్ న్యూస్: నూతన విద్యా సంవత్సరలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించేవిద్యార్థిని విద్యార్థులకు అసమానతలకు తావులేని సమానత్వ సాధనే లక్ష్యంగా మన ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థులకు అందిస్తున్న ఏకరూప దుస్తులను (యూనిఫామ్) అని తెలుగు దేశం పార్టీ పిట్టల వాని పాలెం మండలం మహిళా అధ్యక్షురాలు డాక్టర్. గ్లోరి యానెట్ సౌపాటి తెలిపారు. పిట్లలవాని పాలెం మండలంలోని సంగుపాలెం మండల పరిషత్ ఎలిమెంటరీ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్. గ్లోరి యానెట్ సౌపాటి పాఠశాల దుస్తులను అందచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ సమానత్వంకు బాపట్ల నియోజకవర్గంలో ఎంతో ప్రాధాన్యత కల్పిస్తున్నారు అని, పాఠశాలలో విద్యార్థులు సంతోషంగా, చక్కగా చదువుకోవాలి భవిష్యత్తు లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ కుమారి, బర్మా పీటర్ పాల్ నియోజకవర్గ రైతు కమిటీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



## నీట్ యుజి 2024 మెరిట్ విద్యార్థులకు న్యాయం జరగాలి: గొర్ల శ్రీనివాసరావు

బాపట్ల మేజర్‌న్యూస్: ఇండియా కూటమి బాపట్ల జిల్లా శాఖ ప్రతినిధులు సోమవారం నాడు బాపట్ల జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో చామకూరి శ్రీధర్ ఇన్ చార్జి కలెక్టర్ కి నీట్ 2024 మెడికల్ మెరిట్ విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో కార్యక్రమమును సమన్వయ పరిచిన సమాజవాది పార్టీ జిల్లా అధ్యక్షులు మేధ శ్రీనివాసరావు మాట్లాడుతూ 24 లక్షల మంది హాజరైన నీట్ పరీక్ష నిర్వహణ పూర్తిగా విఫలమైందని, ముందు రోజే పేపర్ లీక్ అయిందని ఫలితంగా 67మందికి 720/720 మార్కులు రావడం జరిగింది, సుప్రీం కోర్టు ఆదేశం ప్రకారం గ్రేస్ మార్కులు రద్దుచేసి తిరిగి పరీక్షలు నిర్వహించ గ సగం మంది గైరు హాజరు అయ్యారు, ఎన్ టి ఏ డైరెక్టర్ ఉద్వాసన, సి.బి.ఐ కేసు రిజిస్టర్ విచారణ ప్రారంభం అవకతవకలకు కారణమైన కొంతమంది అరెస్టు మొదలైన నష్ట నివారణ చర్యలు ప్రారంభమయ్యాయి అని తెలిపారు, డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు నీట్ పరీక్షల విధాన నిపుణులు సలహా ప్రకారం తిరిగి నీట్ పరీక్ష (సుప్రీంకోర్టులో పెండింగ్ ఉంది) నిర్వహించ లేని పరిస్థితుల్లో, నిర్వహించడం కూడ వ్యయ ప్రయాసలతో కూడిన విషయం అందువలన ఈ సంవత్సరం ఆల్ ఇండియా కోటా లేకుండా లేకుండా (నీట్ కి పూర్వస్థితి) ఏ రాష్ట్రం సీట్లు ఆ రాష్ట్రంలో భర్తీ చేసుకుంటే నష్ట నివారణ తక్కువగా ఉంటుంది అని ఉదహరించారు. ఏ ఏపి బాపట్ల జిల్లా అధ్యక్షులు ఆట్ల బాలాజి రెడ్డి మాట్లాడుతూ నీట్ పరీక్షల విధానం సంస్కరించవలసిందని చెప్పారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆనందరావు, వి సి కె పార్టీ జిల్లా అధ్యక్షులు రేగుల గడ్డ చంద్రశేఖర్ సిపిఎం పార్టీ నాయకులు శరత్, సిపిఐ పార్టీ నాయకులు అజయ్, భీమ్ ఆర్మీ నాయకులు వినయ్ కుమార్, బీసీ నాయకులు మోర్ల చిన వెంకటేశ్వరావు కొమ్మనబోయిన ఫణీంద్ర తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్వో ప్లాంటుకు తాళం - ఇబ్బందుల్లో విద్యార్థులు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొద్దికూరపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో దాహం కేకలు వినిపిస్తున్నాయి. నాడు-నేడు పథకం ద్వారా సుమారు. రూ.5లక్షల నిధులు వెచ్చించి ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేశారు. పరికరాలు బాగులేక అనతికాలంలోనే ఇది పాడై పోయింది. సంబంధిత గుత్తేదారుడి దృష్టికి తీసుకెళ్లడంతో మొక్కుబడి గానే మరమ్మతులు చేయించారు. ప్రస్తుతం ఈ ప్లాంటు పనిచేయక పోవడంతో మంచినీటిని కోసం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాటర్ ప్లాంట్ రిపేర్ చేయించి విద్యార్థులు మంచినీటి ఇబ్బందులు తీరే విధంగా చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## మాగుంట .. అనే నేను



మొదటి పేజీ తరువాయి

నిలిచారు. ప్రజల ఆశీస్సులతో 5వసారి ఒంగోలు పార్లమెంట్ సభ్యునిగా మాగుంట శ్రీనివాసరెడ్డి సోమవారం పార్లమెంట్‌లో ప్రమాణస్వీకారం చేశారు.

## శోకసంద్రంలో మారక వారి పాలెం



బాపట్ల మేజర్‌న్యూస్: తల్లికి అనారోగ్యంగా ఉందని చూడటానికి వచ్చి తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదంలో మృతి. బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం మారక వారిపాలెం దొంతిబోయిన హరికృష్ణ వృత్తిరీత్యా హైదరాబాద్ ప్రైవేట్ పరిశ్రమలో సెల్ మార్ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ నందు ప్రొడక్షన్ విభాగంలో పనిచేస్తూ ఉన్న క్రమంలో తల్లికి అనారోగ్యంగా ఉందని తెలిసి సెలవు పెట్టుకుని చూసి వెళ్దామని వచ్చి తిరుగు ప్రయాణంలో ఏపీ 07 బి వై 107 మోటార్ వాహనంపై వెళుతుండగా బస్సుని దాటుకొని వెళ్లే క్రమంలో ఎదురుగా వస్తున్న ఆటోని ఢీ కొట్టి కిందపడి గాయాలు అయినాయి. సాటి ప్రయాణికులు 108 సమాచారం అందించి బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఏరియా వైద్యశాల నందు డాక్టర్ పరిశీలించి మరణించాడని నిర్ధారించారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని బాపట్ల ఏరియా వైద్యశాల శవపరీక్ష గదిలో భద్రపరిచారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానం హుండీ ఆదాయం రూ.21,07,791లు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం హుండీల ఆదాయం రూ.21,07,791లు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహబాబు తెలిపారు. సోమవారం దేవస్థానం ఆవరణలో దేవాదాయ శాఖ మార్కాపురం లక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థానం ఇఓ గోలమారి శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో దేవస్థానం వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ, ఇఓ గిరిరాజు నరసింహబాబు సమక్షంలో హుండీల లెక్కింపు కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా మార్చి 11వ తేది నుండి ఈనెల 24 సోమవారం వరకు మూడునెలల పదమూడు రోజులకు గాను ప్రధాన హుండీల ద్వారా రూ.20,79,142లు ,అన్నదానం హుండీ ద్వారా రూ.28,649లు మొత్తం రూ.21,07,791లు వచ్చినట్లు లెక్కింపు కార్యక్రమానికి నెల్లూరుకు చెందిన విశ్రాంత స్టేట్ బ్యాంక్ ఉద్యోగుల సంఘం బృందం ప్రత్యేకంగా స్వంత ఖర్చులతో వచ్చి హుండీల లెక్కింపులో పాల్గొనగా దేవస్థానం తరపున వారిని స్వామివారి పట్టువస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేసినట్లు ఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ అధికారి శ్రీనివాసరెడ్డి, చైర్మన్ చిన ఆదినారాయణ, ఇఓ నరసింహబాబు, స్థానికులు అర్చకులు, దేవస్థానం సిబ్బంది, సి.యస్.పురం కెనరాబ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించండి



## జిల్లా సంయుక్త కలెక్టర్ చామకూరి శ్రీధర్

బాపట్ల, మేజర్‌న్యూస్: ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా సంయుక్త కలెక్టర్ అధ్యక్షతన సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన 65 మంది అర్జీదారులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ వినతి పత్రాల ద్వారా విజ్ఞప్తి చేశారు. తన పరిధిలోని వాటికి అక్కడికక్కడే ఆయన పరిష్కార మార్గం చూపారు. తన పరిధిలో లేని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలన్నీ ఆన్ లైన్ లో నమోదు చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ తెలిపారు. గత నెలలో ఆన్ లైన్ లో వచ్చిన అర్జీలను తక్షణమే పరిష్కరించాలన్నారు. ప్రజల సంక్షేమం కొరకు ప్రభుత్వం చేపట్టే కార్యక్రమంపై అధికారులు నిర్లిప్తతా ప్రదర్శించరాదని చెప్పారు. డయేరియా వ్యాధి వ్యాప్తిని అరికట్టడానికి పరిశుభ్రమైన శుద్ధ జలాలను సరఫరా చేయాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులు సంక్రమించకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. గృహాల మధ్య వర్షపునీరు, కుంటలలో మురుగు నిల్వ లేకుండా చూడాలన్నారు. ప్రజలంతా దోమల తెర వినియోగించేలా అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డిఓ జి రవీందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంగణ ఎంపికల్లో 165 మంది శ్రీహర్షిణి విద్యార్థులు ఎంపిక

ఒంగోలు, మేజర్‌న్యూస్: శ్రీ హర్షిణి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఆదివారం నాడు ప్రాంగణ ఎంపికలు జరిగాయి ఈ ఎంపికలలో మొత్తం 165 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. హైదరాబాదుకు చెందిన టెక్ మహేంద్ర కంపెనీకి 15 మంది విద్యార్థులు ఎంపిక య్యారు. వీరి సంవత్సర వేతనం 2.5 లక్షలు, బెంగళూరుకు చెందిన ఆల్ సెక్ కంపెనీకి 36 మంది విద్యా ర్థులు ఎంపికయ్యారు వీరి సంవత్సర వేతనం 2.13 లక్షలు, హైదరాబాదుకు చెందిన సుతర్ ల్యాండ్ గ్లోబల్ సర్వీసెస్ కంపెనీకి 15 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వీరి సంవత్సర వేతనం 3 లక్షల రూపాయలు, హైదరాబాదుకు చెందిన ఏసిఈ కంపెనీకి 60 మంది విద్యార్థులు ఎంపికయ్యారు వీరి సంవత్సర వేతనం 2.4 లక్షలు, హైదరాబాదుకు చెందిన అరబిందో ఫార్మసీ కంపెనీకి 16 మంది విద్యార్థులు ఎంపికయ్యారు వీరి సంవత్సర వేతనం 2 లక్షలు, ఒంగోలుకు చెందిన ఏసిఈ స్పోకెన్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్స్ స్కిల్స్ అకాడమీకి 23 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. వీరి సంవత్సర వేతనం. 1.8 లక్షలు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కేవలం డిగ్రీ మాత్రమే కాకుండా డిగ్రీతో పాటు క్యాంపస్ ప్లేస్మెంట్స్‌ను కూడా నిర్వహిస్తున్న ఏకైక విద్యాసంస్థ శ్రీహర్షిణి అని తెలియజేశారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు ప్రాం



గణ ఎంపికల ద్వారా 775 మంది విద్యార్థులను వివిధ కంపెనీలలో ఎంపిక చేయడం జరిగినది అని తెలి యజేశారు, దీనికి కారణం కళాశాల స్థాపించిన మొదటి సంవత్సరం నుండి కేవలం డిగ్రీ మాత్రమే కాకుండా డిగ్రీ చేరిన విద్యార్థికి మొదటి సంవత్సరం నుండి కాంపిటేటివ్ ఎగ్జామ్స్ దృష్టిలో ఉంచుకొని, క్యాంపస్ ప్లేస్మెంట్స్ కావలసిన అర్థమెటిక్, రీజనింగ్, సాఫ్ట్ స్కిల్స్ మొదటి సంవత్సరం నుండి విద్యార్థులకు ఉచితంగా నేర్పించడం జరుగుతుంది అని తెలియజేశారు. ఎంపిక కాబడిన విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, ప్రిన్సిపల్ దాది ఆంజనే యులు, పీజీ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి, ఏవో ర్యాంకర్స్ శ్రీనివాసరావు, ఇతర అధ్యాపక అధ్యాపకేతల సిబ్బంది పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## వైవి సుబ్బారెడ్డిని కలిసిన షేక్ బుజ్జి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాజ్యసభ సభ్యులు, టిటిడి మాజీచైర్మన్ వైవిసుబ్బారెడ్డిని మండలంలోని కోవిలంపాడు గ్రామపంచాయతీ ప్రథమపౌరుడు షేక్ బుజ్జి(సర్పంచ్) మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం హైదరాబాదులోని వైవి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అనంతరం యోగక్షేమాలు అడిగి తెలుసుకుని పలువిషయాలను చర్చించారు. ఈ సందర్భంగా రాజ్యసభ గ్రాంటు నుండి పంచాయతీ అభివృద్ధికి నిధులు



మంజూరు చేయాలని వైవిసుబ్బారెడ్డిని బుజ్జి కోరారు. ఈ కార్యక్రమంలో వైవి సుబ్బారెడ్డిని కలిసిన వారిలో ఖాసింపీరా, సునా, పలువురు ఉన్నారు.

## ఆయకట్టు చివరి భూముల వరకు సాగునీరు అందించాలి

అమృతలూరు,(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ఖరీఫ్ సాగుకు రైతులు సమా యత్తమవుతున్న తరుణంలో పంట పొలాలకు ఆయకట్టు చివరి భూముల వరకు సాగునీరు అందించడంలో ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అధికారులను ఆదేశించారు.కూచిపూడి ఇరిగేషన్ కార్యాలయంలో ఇరిగేషన్,డ్రైనేజ్ శాఖ ల అధికారులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గం పూర్తిగా వ్యవసాయ ఆధారిత ప్రాంతమన్నారు. గత ఐదేళ్ల కాలంలో ఇరిగేషన్,డ్రైనేజి కాలవలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురై పంట పొలాలకు సాగునీరు అందక రైతులు ఇబ్బంది పడ్డారని గుర్తు చేశారు.గతంలో లాగ కాకుండా రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురుగాకుండా త్వరితగతిన సాగునీటి కాలువల మరమ్మతులు చేపట్టాలని,మురుగు కాలువల్లో తూటికాడ,గుర్రపు డెక్కఆకును తొలగించాలని,కాల్వల మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు.ఇరిగేషన్ శాఖ అధికారులకు పలు



సూచనలు అందజేశారు.అంతకుముందు ఇరిగేషన్, డ్రైనేజ్ అధికారులతో సాగునీటి కాలువలు డ్రైనేజీ కాలువలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఈఈ లు మల్లికార్జునరావు,పి వెంకటరత్నం,డి ఈ లు ఎన్ కె వి ప్రసాద్,ధనలక్ష్మి,ఎం అనిల్ కుమార్,ఏఈలు,మాజీ మైనేని మురళీకృష్ణ, శివారెడ్డి, మాజీ జెడ్పిటిసి శరణు శేషగిరి,కూచిపూడి మాజీ సర్పంచ్ యలవర్తి బ్రహ్మానందం,తదితరులు ఉన్నారు.

## శ్రీగిరిలో భక్తి శ్రద్ధలతో శ్రీవారి ఆస్థానం

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం సాయంత్రం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో కొలువు తీరిన ఉత్సవమూర్తులకు భక్తులు భక్త్యంజలులు సమర్పించారు. ఆలయ అర్చకులు వేద పండితులు శ్రీవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. నాద నీరాజనం.. చతుర్వేద పారాయణ.. విష్ణు సహస్ర నామ పారాయణతో పాటు రామాయణం, భగవద్గీత, భాగవతం వంటి పవిత్ర గ్రంథాలు. కావ్యాల లోని పద్యాలను శ్లోకాలను గానం చేశారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు జ్వాలా రామారా



వు, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులు పర్యవేక్షించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించిన బాపట్ల జిల్లా ఎస్పీ

- ప్రజల నుండి స్వయంగా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ
- తమ సమస్యలు విన్నవించుకున్న 45 మంది ఫిర్యాదుదారులు
- వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత.
- చట్టబద్ధంగా ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా ఎస్పీ





బాపట్ల, మేజర్‌న్యూస్: వృద్ధుల, మహిళల ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యతనిస్తు చట్టబద్ధంగా ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జూన్ 24 న సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించడం జరిగి ంది. జిల్లా నలుమూలల నుండి జిల్లా పోలీస్ ప్రధా న కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదుల అర్జీలను ఎస్పీ స్వ యంగా స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలు సుకు న్నారు. ఈ ఈరోజు నిర్వహించిన ప్రజా సమస్యల పరి ష్కార వేదిక కార్యక్రమంలో మొత్తం 45 మంది ఫిర్యా దులను స్వీకరించారు. వృదులు వద్దకు ఎస్పీ స్వయంగా వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన ఫిర్యా దులను చట్ట పరిధిలో వేగంగా పరిష్కరి ంచాలని, వృద్ధు ల, మహిళల ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్య తనివ్వాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్య పరిష్కార వేదిక కార్యక్రమం ప్రతి సోమ వారం జిల్లా పోలీ స్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించబ డుతుందని, ప్ర జలు స్వయంగా వచ్చి తమ సమస్యలను అర్జీల రూపం లో తెలుపవచ్చని, వాటిని చట్ట పరిధిలో వేగ వంతంగా పరిష్కరించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర





కనిగిరి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్‌ను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సచివాలయంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంధర్భంగా పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రకాశం జిల్లాలో వెనుకబడిన కనిగిరి నియోజక వర్గంకు సంబంధించిన పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాన కార్యదర్శి ముద్దాడ రవిచంద్రను కలిసి శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేశారు.



# మాగుంటకి శుభాకాంక్షలు తెలిపిన గొల్లపూడి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: న్యూ ఢిల్లీలో పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఐదవ సారి పార్లమెంట్ సభ్యులుగా ప్రమాణం చేసిన మాగుంట శ్రీనివాసరెడ్డిని రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణు బాబు, సరస్వతి కళాశాల అధినేత రమణారెడ్డి, కాంట్రాక్టర్ కళ్యాణ్ చక్రవర్తిలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొర్రపాటి శ్రీనివాసరావు, పుట్ట నరసింహారావు, కైపు రామకోటిరెడ్డి, మేడగం సుబ్బారెడ్డి, గుర్రం బాలకృష్ణ గంగవరం ఉప సర్పంచ్ కాశీ రెడ్డి, డాక్టర్ చిన్న, పిచ్చిరెడ్డి, వీసీ రెడ్డి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.



# రాష్ట్ర వైద్యశాఖా మంత్రి సత్య కుమార్‌ను కలసిన ఉదయ్ శంకర్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర హెల్త్ మినిస్టర్ సత్య కుమార్‌ను గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, గిద్దలూరు పట్టణ జనరల్ సెక్రెటరీ మునగనూరి రామకృష్ణ మర్యాద పూర్వకంగా కలిసి గిద్దలూరు అసెంబ్లీలో నూతనంగా నిర్మించిన హాస్పిటల్ మొత్తం అన్ని విభాగాల డాక్టర్స్, హాస్పిటల్ పరికరాలు సమకూర్చి వైద్యం రోగులకు అందే విధంగా చూడాలని కోరడం జరిగింది.



# సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానా

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు మార్కెట్ సెంటర్‌లో కందుకూరు మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ షేక్ మొహమ్మద్ రఫీ సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. వాహనాల తనిఖీలో భాగంగా సరైన పత్రాలు లేని నాలుగు వాహనాలకు 40 వేల రూపాయలు జరిమానా వేసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.





# మాగుంట ప్రమాణ స్వీకారంలో దర్శి టిడిపి నేతలు

దర్శి, మేజర్‌న్యూస్: ఒంగోలు యంపి మాగుంట శ్రీనివాస రెడ్డి ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి దర్శి టిడిపి నేతలు హాజరు అయ్యారు. ఢిల్లీలోని పార్లమెంట్ భవన్‌లో సోమవారం ఒంగోలు యంపిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఐదో సారి యంపిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన ప్రమాణ స్వీకారానికి దర్శి టిడిపి నేతలు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయాలని టిడిపి నేతలు యంపిని కోరగా సానుకూలంగా స్పందించరని తెలిపారు. మాగుంటను కలసిన వారిలో దర్శి మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ వి.సి.రెడ్డి, దర్శి ఆర్య వైశ్య పట్టణ నాయకులు బొగ్గారపు సుబ్బారావు, రాజంపల్లి నాయకులు పనిదాపు వెంకట్రావు, నియోజకవర్గం తెలుగు యువత కార్యదర్శి గుర్రం బాలకృష్ణ, తెలుగు యువత అధికార ప్రతినిధి పుట్ట నరసింహా రావు, టిడిపి నాయకులు గొల్లపూడి వేణు బాబు, పాపిరెడ్డి పాలెం టిడిపి నాయకులు యల్లమంద రెడ్డి కలసి అభినందనలు తెలిపారు.



# దేవస్థాన స్వాగతతోరణానికి మూడికొండయ్య యాదవ్ భూమి పూజ

**- టిడిపి ప్రభుత్వం ఏర్పాటుతో మొక్కుబడి చెల్లింపు**

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం బిజెపి జనసేన కూటమి ప్రభుత్వం అధికారం చేపడితే దేవస్థానం స్వాగతతోరణం(ఆర్చి) స్వంత ఖర్చుతో నిర్మాణం చేపడతానని ఇచ్చిన మాటప్రకారం హైదరాబాద్ నాగారంలోని శివాలయం పోచమ్మతల్లి దేవస్థానం స్వాగతతోరణానికి సోమవారం మండలంలోని వెంకటాయచెరువు గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, రియల్టర్ మూడికొండయ్య యాదవ్ ఆర్చినిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులు దేవస్థానం కమిటీ సభ్యులతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా కొండయ్య యాదవ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబునాయుడు నాయకత్వంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారం చేపడితే దేవస్థానం స్వాగతతోరణం నిర్మించాలని ఎన్నికల ముందు ఇచ్చిన హామీమేరకు రాష్ట్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఉమ్మడి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినందున సుమారు 7లక్షల రూపాయలు స్వంతఖర్చుతో దేవస్థానం స్వాగతతోరణం నిర్మాణానికి భూమిపూజ చేసినట్లు అదేవిధంగా సమజాభివృద్ధికి సేవలకు తనశక్తిమేర సహకారం అందిస్తానని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, దేవస్థానం కమిటీ దాత మూడికొండయ్య యాదవ్‌కు ప్రత్యేక అభినందన కృతజ్ఞతలు తెలిపి దేవస్థానం శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.



# వార్డును అన్ని విదాలుగా అభివృద్ధి చేస్తాం

చీరాల రూరల్, మేజర్ న్యూస్: పట్టణంలోని 8వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని శాసన సభ్యుడు ఎంఎం కొండయ్య అన్నారు. స్థానిక 8వ వార్డులోని మసీద్-ఎ-ఆన్సర్ జెండా చెట్టుని సోమవారం ఎంఎం కొండయ్య ఉమ్మడి కూటమి నాయకులతో కలిసి సందర్శించాడు. ఈ సందర్భంగా ఎంఎం కొండయ్య మాట్లాడుతూ వార్డులోడ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, రోడ్లు నిర్మాణం చేపట్టాలని, దోమల బెడద లేకుండా చూడాలని మున్సిపల్ సిబ్బందికి సూచించామన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల రెహ్మాన్, షేక్ ఇలియాజ్, సయ్యద్ బాబు, షేక్ జమీర్, షేక్ ఖలీల్, సయ్యద్ రియాజ్, షేక్ మస్తానమ్మ, సజ్జా వెంకటేశ్వర రావు, టేడా నాగేశ్వరరావు, ఉసురుపాటి సురేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



మార్టూరు, మేజర్‌న్యూస్: కీ.శే గణేశుని రత్తయ్య చౌదరి, అన్నపూర్ణమ్మ జ్ఞాపకార్థం రాయల్ జూనియర్ కాలేజ్, రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు, పంగులూరు, ఇంకొల్లు సెంట్రల్ వారి సౌజన్యంతో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు మరియు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరాన్ని వీరగంధం లక్ష్మీ సుజిత ఐఆర్ఎస్‌చే ప్రారంభించడం జరిగింది. ఈ శిబిరం నందు గుండెకు సంబంధించిన ఈసీజి టెస్టులు ఉచితముగా చేసి కళ్ళు, పళ్ళు, చర్మ వ్యాధులకు సంబంధించి అవసరమైన వారికి మందులు కూడా ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. కళ్ళ శుక్లములు అవసరమైన వారిని 55 మందిని గుర్తించడం జరిగిందని వారికి ఉచితముగా ఆపరేషన్లు చేయించడం జరుగుతుందని రోటరీ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు అన్నారు. ఈ వైద్యశిబిరాన్ని 550 మంది ఉపయోగించుకోవడం జరిగిందనిఈ వైద్య శిబిరము నందు పేషెంట్స్‌కు భోజన సదుపాయం కూడా కల్పించి వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చేయటం జరిగిందని తెలియజేశారు. ఈ శిబిరం ఏర్పాటు చేయటానికి సహకరించినటువంటి వీరగంధం శ్రీనివాసరావు, భవానిల దంపతులకు, ఉచిత వైద్యానికి సహకరించినటు వంటి డాక్టర్ చిగురుపాటి రామారావుకి, డాక్టర్ ముద్దన సతీష్‌కి, డాక్టర్ బొల్లినేని శిరీషకి, డాక్టర్ సుప్రజాకి, మల్లారెడ్డి క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీచర్చ్ ఇనిస్ట్యూట్ హైదరాబాద్ వారికి కృతజ్ఞతలు తెలియజేసి వారిని శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంకొల్లు రోటరీ ప్రెసిడెంట్ కమలేశ్వరరావు, ఎజి ఇంటూరి ఆంజనేయులు, పంగులూరు రోటరీ సెక్రటరీ కాలేషావలి, మార్టూరు సెక్రటరీ మద్దుమాల కోటేశ్వరరావు, ఎఫర్ట్ అధినేత జాష్టి మోహన్ రావు, రోటరీ మిత్రులు విరివిగా పాల్గొనడం జరిగింది.



# చెన్న మల్లేశ్వర స్వామి కళ్యాణ వేడుకల్లో గొట్టిపాటి లక్ష్మి దంపతులు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని లక్కవరం గ్రామంలో 600 సంవత్సరం క్రితం పురాతన శివాలయం 601వ వార్షికోత్సవం సందర్భంగా చెన్నం మల్లేశ్వర కళ్యాణ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దర్శి నియోజకవర్గ కూటమి నేత గొట్టిపాటి లక్ష్మి దంపతులు చెన్న మల్లేశ్వర స్వామి కళ్యాణ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి ప్రకాష్ రావు పంతులు చెన్న మల్లేశ్వర కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మేడగం వెంకటేశ్వర రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు హనుమారెడ్డి యువ నాయకులు పేరిరెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, పార్టీ అధ్యక్షుడు ఓబుల్ రెడ్డి, పార్లమెంట్ కార్యవర్గ సభ్యులు మనం రమేష్ బాబు, శాగం కొండారెడ్డి, వల్లభనేని సుబ్బయ్య, గోపిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు ప్రజలు సహకారంతో వచ్చిన భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## అంకాలమ్మ తిరునాళ్ల మహోత్సవంలో టిడిపి నాయకులు


హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దాసలపల్లి గ్రామంలో వెలసిన కొర్రుపాటి అకాలమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవం రంగ రంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహించిన పాట కచేరి ప్రోగ్రాంలో ముఖ్య అతిథులుగా మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, వెలిగండ్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు పారిశ్రామికవేత్త శ్యామల కాశిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్‌టిఆర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా ఉండి మన ఉగ్ర నరసింహారెడ్డిని గెలిపించిన ప్రతి ఒక్కరికి ముందుగా ధన్యవాదాలు తెలిపారు. మన మండలం మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించేందుకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, సానికొమ్ము బ్రహ్మారెడ్డి, సుమిత్ర తిరుపతిరెడ్డి, దాసలపల్లి గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు గట్ల కృష్ణారెడ్డి కుందురు శ్రీరామ్ రెడ్డి, గట్ల శ్రీనివాసులు రెడ్డి, తదితర తెలుగుదేశం నాయకులు పాల్గొని అంకాలమ్మ తల్లికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉపాధ్యాయురాలు సుందరమ్మ మృతి



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తాటిచెర్ల ఉన్నత పాఠశాలలో సోషల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న నీరు కట్టు సుందరమ్మ టీచర్ సోమవారం నాడు అనారోగ్యంతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఈమె గత ఆరు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గత రెండు రోజులుగా పరిస్థితి విషమిం చడంతో నంద్యాలలోని ప్రైవేట్ ఆసుపత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయింది. ఈమె మండలంలో గోపానిపల్లి, ఎడమకల్లు, తాటిచెర్ల ఆయా గ్రామాలలో పనిచేసి, తోటి సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులతో సత్సంబంధాలు కలిగి ఉండి మంచి టీచర్‌గా పేరొంది. ఈనెల ఆఖరుకు పదవి విరమణ కానుండటం పరిస్థితి విషమించి విరమణ కాకముందే ప్రాణాలు కోల్పోవడంతో ఉపాధ్యాయ సంఘాలు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈమె అంత్యక్రియలు మంగళవారం ఆమె స్వగ్రామం ఎర్రంశెట్టి వారి పల్లెలో జరగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు.

## కిరాతుకులను కఠినంగా శిక్షించాలి



చీరాల, మేజర్ న్యూస్: కర్రీస్ పాయింట్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న కంచర్ల సంతోష్‌ను హత్య చేసిన కిరాతులను కఠినంగా శిక్షించాలని ఆర్యవైశ్య ప్రముఖులు డిమాండ్ చేశారు. స్థానిక గడియార స్థంభం కూడలి వద్ద ఆర్యవై శ్య ప్రముఖులు పలువురు ర్యాలి నిర్వహిస్తూ సంతోష్‌ను హతమార్చిన దోషులకు కఠిన శిక్ష పడాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మహాత్మ గాంధీ మార్కెట్‌ను అందరూ వ్యాపారులు స్వచ్ఛంధంగా ఎంజీసీ మార్కెట్‌ను మూసివేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్‌రావు, వేణు, పొత్తూరి సుబ్బయ్య, చీమకుర్తి బాలకృష్ణ, గుంటూరు ప్రబాకర్‌రావు, బ్రహ్మం, వేణుగోపాల్, బాలు, అమరా శివ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి నమూన పరీక్షలపై రైతులకు అవగాహన



పొదిలిమేజర్ న్యూస్: ప్రకా శం జిల్లా పొదిలి మండలం కంభాల పాడు గ్రామంలో రైతులకు మట్టి పరిక్షలపై వ్యవసాయాధికారి బికె. జైనులొద్దిన్, ఉద్యానవనశాఖ అధికారి సంధ్య ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. భూసారపరిక్షల వలన పురుగుమందులకు అయ్యే ఖర్చు తగ్గి అధిక దిగుబడులు వచ్చే అవకాశాన్ని గుర్తించవచ్చని తెలిపారు.గ్రామం నుంచి10 మంది రైతుల మట్టి నములను సేకరించి పరిక్ష నిర్వహించి వారి సెల్ ఫొన్ కు సమాచారం పంపిచడమైనదని తెలిపారు. ఉద్యనవనశాఖ అధికారి సంధ్య మిరప పండించే రైతులకు సలహాలు ఇవ్వడం జరిగింది తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు ,రైతుభరొస సిబ్బంది, హెచ్.ఇ.ఓ.బి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారుల ఉపాధిని దెబ్బతీసే చర్యలను ఉపసంహరించుకోవాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రధాన వీధులలో సోమవారం వీధి వ్యాపారులు తమ ఉపాధిని దెబ్బతీసే చర్యలను అధికారులు ఉపసంహరించుకోవాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. మున్సిపల్, ఆర్డిఓ కార్యాలయాల వద్ద నిరసన తెలిపారు. మున్సిపల్ కమిషనర్, ఆర్డీవో పాలపర్తి జాన్ ఇర్విన్‌కు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు పిసి కేశవరావు మాట్లాడుతూ 50 సంవత్సరాలు నుంచి కనిగిరి పట్టణంలో వీధి వ్యాపారులు చిరు వ్యాపారాలను చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని 10 రోజుల క్రితం మున్సిపల్ కమిషనర్ ఫుట్ పాత్‌ల మీద ఉన్న బంకులను తొలగించాలని చెప్పడం విచారకరమన్నారు. పన్ను చెల్లించడంతో పాటు, విద్యుత్ కనెక్షన్లు కలిగి ఉండగా బంకులు తొలగించడం సరికాదని అన్నారు. దర్శి తరహాలో ప్రభుత్వ, ప్రైవేటు స్థలాల్లో మున్సిపల్ అధికారులు బంకులు తొలగింపుకు ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చట్ట ప్రకారం వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా బంకుల తొలగింపు జరుగుతుందని బంకుల వారికి శాశ్వతంగా ప్రత్యామ్నాయంగా లబ్ధి పొందేలా ప్రణాళికలను సిద్ధం



చేస్తున్నట్లు తెలిపారు. మార్కెట్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం వల్ల చిరు వ్యాపారులకు ఇబ్బంది లేకుండా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వీధి వ్యాపారుల సంఘం నాయకులు షేక్ చాంద్ బాషా, బాజీ, షేక్ పేర్ల గౌస్మదిన్, రామయ్య, సుబ్రమణ్యం, బాలాజీ, పి.వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు షేక్ బషీర, ప్రసన్న, రమణమ్మ, నరేంద్ర, కేశవులు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారం కోసమే 'మీకోసం'

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరోలు తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థలో భాగంగా సమస్యల పరిష్కారం కోసమే మీకోసం కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని తాసిల్దార్ మల్లికార్జున్ నాయుడు, ఎంపీడీవో నరసింహారావులు తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలోని క్లాప్ మిత్రాలు గత రెండు సంవత్సరాలుగా తమకు వేతనాలు అందలేదంటూ ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తమ వేతనాలు అందజేయాలని తెలియజేశారు. అందుకు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో నరసింహారావు స్పందిస్తూ సంబంధిత వివరాలను ఈఓఆర్డి పంచాయతీ కార్యదర్శుల ద్వారా ఏఏ పంచాయతీలలో ఎంత మంది క్లాప్ మిత్రులు ఉన్నారు ఎవరు పనిలో ఉన్నారు ఎంతమందికి వేతనాలు పెండింగ్లో ఉన్నాయో వివరాలను సేకరించి పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని తెలియజేశారు. అలాగే ముక్తాపురం గ్రామపంచాయతీలో బసుపల్లి గ్రామంలో పూర్వకాలం నుండి గ్రామకంఠంలో ఏర్పాటు చేయబడి ఉన్న చర్చి స్థలానికి హద్దులను పరిశీలించి పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని సంఘ సభ్యులు అర్జీ ఇచ్చినట్లు ఆయన తెలియజేశారు. అలాగే ఆయా గ్రామాల నుండి వచ్చిన పలు రెవెన్యూ ఇతర సమస్యలపై మొత్తం మీద ఆరు అర్జీలను స్వీకరించినట్లు ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో ఏఓ రాజశ్రీ, ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంత, ఏపీవో మహాలక్ష్మి, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదంలో మోటార్ సైకిలిస్టు మృతి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని మైనంపాడు డొంక సమీపంలో మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మైనంపాడు గ్రామానికి చెందిన నూతలపాటి. పార్టీ శ్రీనివాసరావు (55) అనే మోటార్ సైకిలిస్టు మృతి చెందారు. శ్రీనివాసరావు కార్పెంటర్ పని ముగించుకుని ద్విచక్ర వాహనంపై చీమకుర్తి నుండి మైనంపాడుకు వెళుతున్నాడు. ఇంతలో మైనంపాడు డొంక సమీపానికి చేరుకునే సరికి ఎదురుగా మైనపాడు నుండి వస్తున్న ఆటో ఢీకొన్న ఘటనలో సదరు మోటర్ సైకిలిస్టు మృతి చెందారు 108 అంబులెన్స్ వారు ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం చేర్పించారు. అప్పటికే తీవ్రంగా గాయపడిన శ్రీనివాసరావు మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ కేసును సంతనూతలపాడు పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## లాయర్ తులసిని పరామర్శించిన ఆమంచి

చీరాల, మేజర్ న్యూస్: మాజి ఎంపీటీసీ లాయర్ తులసిని మరియు వారి కుటుంబ సభ్యులను మాజి శాసన సభ్యుడు ఆమంచి కృష్ణమోహన్ పరామర్శించారు. స్థానిక కొత్తపేటలోని లాయర్ తులసి నివాస గృహంలో సోమవారం తులసి తండ్రిగారైన పరిశబోయిన హనుమంతరావు దశదిన కర్మ నిర్వహించగా ఆమంచి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమంచి హనుమంతరావు చిత్ర పటానికి పూలమాల వేసి, పుష్పాంజలి ఘటించి, ఘన నివాళి అర్పించారు. అనంతరం తులసితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిర్యాల శ్రీనివాసరావు, దార్ల శాస్త్రి, మల్లెల బుల్లిబాబు, పండ్లూరి వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్‌కి అంతరాయం కల్గిస్తే చర్యలు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: పట్టణంలో ప్రధాన రహాదారుల్లో ట్రాఫిక్ అంతరాయం కల్గిస్తే కఠిన చర్యలు తప్పవని ఒకటో పట్టణ సీఐ శేషగిరిరావు అన్నారు. స్థానిక పట్టణం లోని కూరగాయల మార్కెట్ రోడ్డులో ఉన్న దుకాణదారలకు ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని సీఐ శేషగిరిరావు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శేషగిరిరావు మాట్లాడుతూ వ్యాపారులు రోడ్లపైకి వచ్చి వ్యాపారాలు చేయడం మాను కోవాలని, అక్రమాణాలకు పాల్పడవద్దని,హెచ్చరించారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సుబ్బారావు మరియు స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాదం యోగి రెడ్డి యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ట్యాంకర్ ఏర్పాటు



పొదిలి ,మేజర్ న్యూస్ : మండలంలోని కుంచెపల్లి గ్రామంలో ప్రజల పడుతున్న నీటి కష్టాలను చూసి బాదం యోగిరెడ్డి యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు పేరం గోవింద్ రెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకర్ ను ఆదివారం టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వరికుంట్ల అనిల్ మాట్లాడుతూ ప్రజలు పడుతున్న నీటి కష్టాలు చూసి తన సొంత నిధులతో ట్యాంకర్ ద్వారా నిర్వహించడం అభినందనీయం అన్నారు.కార్యక్రమంలో బాదం వీర నాగిరెడ్డి ,బాదం ఇంద్రసేనారెడ్డి బాదం, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పేస్ కళాశాలకు ఎన్‌పిటిఇఎల్ 'ఎఎ' గుర్తింపు

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలకు ఎన్‌పిటిఇఎల్ 'ఎఎ' ర్యాంకును ఐఐటి మద్రాస్ బహుక రించింది. కళాశాలకు చెందిన విద్యార్ధులు వివిధ విభాగాలలో గోల్డ్ ఎలైట్ సర్టిఫికేట్‌లను సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్ధులకు ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో సెక్రటరీ కరస్పాండెంట్ డా.మద్దిశెట్టి శ్రీధర్ పాల్గొని విద్యార్ధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.జివికె మూర్తి, ఎన్‌పిటిఇఎల్ లోకల్ చార్టర్ కోఆర్డినేటర్ డా.టిఆర్ చైతన్య, కళాశాల కోఆర్డినేటర్ షేక్ హీనా కౌసర్ పాల్గొని విద్యార్ధులను అభినందించారు.

# ముంపు గ్రామాల ప్రజలకు ఆర్‌ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలి

### - వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తిచేయాలి - ఏపీ రైతు సంఘం డిమాండ్

మార్కాపురం, మేజర్‌న్యూస్: కరువు కాటకాలకు నిలయమైన పశ్చిమ ప్రకాశం ప్రజానీకానికి వరప్రసాదమైన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసి కృష్ణా జలాలను ఈ ప్రాంతానికి అందించాలని, ముంపు గ్రామాల ప్రజలకు ఆర్‌ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని కోరుతూ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ఆందోళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి. హనుమారెడ్డి, కె. వీరారెడ్డి లు మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా పశ్చిమ ప్రకాశం పాలకుల నిర్లక్ష్యానికి గురైందని, దీంతో ఈ ప్రాంతం పూర్తిగా వెనుకబడి పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాధారం తప్ప మరో నీటి ప్రత్యామ్నాయం లేని పశ్చిమ ప్రకాశానికి వెలిగొండ ప్రాజెక్టు శరణ్యమని అన్నారు. కొల్లం వాగు సమీపంలో హెడ్ రెగ్యులేటరీ నిర్మాణ పనులు అసంపూర్తి గానే మిగిలిపోయాయని వాటిని తక్షణమే పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. సొరంగ మార్గంలో మట్టి నిల్వలు పెరిగిపోయాయని వీటిని తక్షణమే తొలగించాలని వారి డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి అయితే ప్రకాశం, నెల్లూరు, కడప ఉమ్మడి జిల్లాలలోని 32 మండలాలకు సాగునీరు, త్రాగునీరు లభిస్తుందని అన్నారు. అందులో భాగంగా 4,32,000 ఎకరాలకు సాగునీరు, 16 లక్షల 50 వేల మంది ప్రజలకు డ్రింకింగ్ వాటర్ అందనుందని అన్నారు. ఈ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి అవుతుందా ? అని ఈ ప్రాంత ప్రజలు కళ్ళల్లో ఒత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి.హనుమారెడ్డి కె.వీరారెడ్డిలు అన్నారు. అనంతరం పై సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సబ్ కలెక్టర్ రాహుల్ మీనాకు రైతు సంఘం



నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ సిపిఐ కార్యదర్శి అందే నాసరయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవేండ్ల శ్రీనివాస్, ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి ఎస్కె ఖాసిం, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పివి. కొండయ్య, ఎస్ వెంకటేశ్వర్లు, తర్లుపాడు మండల సిపిఐ కార్యదర్శి పి. వెంకటేశ్వర్లు, వైపాలెం నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు మన్నే సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి బాణాల రామయ్యలు పాల్గొన్నారు.

# దళితుల సమస్యల పరిష్కారానికై తొలి ప్రాధాన్యత ఇవ్వాలి

దర్శి, మేజర్‌న్యూస్: తహసీల్దార్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మీకోసం కార్యక్రమంలో రాష్ట్ర దళితసేన, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో హనుమంతరావు, దర్శి నగరపాలక పంచాయతీ కమిషనర్ మహేష్‌కు రాష్ట్ర దళితసేన దర్శినియోజకవర్గ అధ్యక్షులు జి.ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జీవో నెంబర్ 105, 106 అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న దళితుల జీవితాలలో ఎక్కడ ఏసిన గొంగడి అక్కడే ఉన్నట్టు దళితుల బ్రతుకుల్లో మార్పు రాలేదని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై దళితులుఅనేక ఆశలు పెట్టుకొని వారి జీవనోపాధి కోసమై ఆశలు పెంచుకున్నారని, ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్ 105,106ను అమలు చేసి పౌర హక్కుల దినోత్సవం ఈనెల 30వ తారీఖున ప్రభుత్వం జీవచ్చిన ప్రకారం దళిత గ్రామాలలో నిర్వహించి వారి సమస్య పరిష్కారానికి తక్షణమే



తీసుకోవాలని ఆ కుటుంబం ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత సేన దర్శి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రాచపూడి జనరాజుపల్లి జోసఫ్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆది మలుపు రవి, దొంతులూరి, కోటేష్, దళితులు పాల్గొన్నారు.



## విద్యాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

### దాత చెరుకుపల్లె వెంకటరెడ్డికి పలువురు అభినందనలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఉప్పలపాడు ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన మండల తెలుగుయువత ప్రధాన కార్యదర్శి, యువనేత చెరుకుపల్లె వెంకటరెడ్డి ఆర్థిక సహకారంతో సుమారు 20,000 రూపాయల విలువగల నోటుబుక్స్,స్టడీమెటీరియల్ విద్యార్థులకు అందజేశారు. సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు అందజేసిన అనంతరం ఎంఇఓ ప్రసాదరావు, పలువురు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి దాతలు చెరుకుపల్లె తిరుపతిరెడ్డి కుమారులు సహకారం అభినందనీయమని సమాజసేవలలో గ్రామాభివృద్ధికి పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల సంక్షేమానికి ఆర్థికంగా స్థిరపడిన ప్రతిఒక్కరు ముందుకు రావాలని చెరుకుపల్లెవెంకటరెడ్డిని ఆదర్శంగా తీసుకుని పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల వసతుల కల్పనకు గ్రామస్థులు సహకరించాలని తెలిపారు.ఈసందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ సమజాభివృద్ధికి పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తామని అదేవిధంగా విద్యార్థులు బాగాచదువుకుని ఉన్నతస్థాయిలో రాణించాలని అన్నారు. ఈ సందర్భంగా దాతలు చెరుకుపల్లె వెంకటరెడ్డి, గ్రామపెద్దలకు పాఠశాల తరపున ప్రత్యేక అభినందన కృతజ్ఞతలు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ జె.ప్రసాదరావు, దాత చెరుకుపల్లెవెంకటరెడ్డి, సర్పంచ్ వై.ప్రవీణ్ కుమార్, పియంసి చైర్మన్ గిద్దాధనలక్ష్మి,గ్రామపెద్దలు ఇసుకపల్లి తిరపతయ్య, కత్తులపల్లె రాధారెడ్డి,రహీం, ఉపాధ్యాయులు ఖాజారంతుల్లా, కమ్మనేతి వెంకటేశ్వర్లు, జె.యస్.ఆనందబాబు, ఆంథోని,పున్నమ్మ, రామయ్య, విద్యార్థులు గ్రామస్థులు పాల్గొన్నారు.



## అర్హులైన కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు

అద్దంకి, మేజర్ న్యూస్: అర్హులైన కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని తహసిల్దార్ మహబూబ్ సుభానీ అన్నారు. అద్దంకి రెవిన్యూ కార్యాలయం వద్ద సోమవారం మధ్యాహ్నం వీఆర్వోలు, వీఏఏలతో సమావేశం నిర్వహించారు. ఏఓ కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ గత ఏడాది అద్దంకి మండలంలో 3106 మంది కౌలురైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చామన్నారు. ఈ ఏడాది నిజమైన కౌలు రైతులను గుర్తించి, వారికి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలన్నారు. భూముల యజమానులతో మాట్లాడిన తరువాత, వారి అభీష్టానికి అనుగుణంగా గుర్తింపు కార్డులు కేటాయిస్తామన్నారు.ఈకార్డు కాలపరిమితి కేవలం 11 నెలలు మాత్రమే ఉంటుందన్న విషయాన్ని రైతులకు వివరించాలన్నారు. పంటల సాగుకు అవసరమైన రాయితీ విత్తనాలు, ఎరువులు వంటివి అందిస్తామని, పంట అమ్మకంలో, ప్రకృతి విపత్తుల సంభవించిన సమయంలో గుర్తింపు కార్డు ఉపకరిస్తుందని వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సుధారాణి, సహాయగణాంకాధికారి అమరనాథ్, ఆర్ఐ శంకర్, వీఆర్వోలు, వీఏఏలు పాల్గొన్నారు.

## వీఆర్వో, వీఆర్ఏలకు శిక్షణ

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని వేటపాలెం రెవెన్యూ అధికారి కార్యాలయం నందు కౌలు రైతులకు సాగు దృవీకరణ పత్రాలు ఇవ్వడానికి విఆర్ఓ ఏఇవో, విఎఎలకు, విహెచ్ఎలకి శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగినది. ఇందులో భాగంగా మండల రెవెన్యూ అధికారి పి.కృష్ణకాంత్ మాట్లాడుతూ, సాగు చేసే ప్రతి కౌలు రైతుకి సాగు ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని వీరికిసూచించారు. తద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే లాభాలను, పంట ప్రభుత్వంకి అమ్ముకోవడానికి గాని, పంట నష్టపోయినప్పుడు రావలసిన లాభాలను కౌలు రైతులు పొందుతారని కౌలుకు చేసే ప్రతి ఒక్క రైతు ఈ సాగు ధ్రువీకరణ పత్రం తీసుకోవాలని సూచించారు. ఈ సాగు పత్రం పొందాలంటే ఓనర్ నుంచి పొలం పాస్ బుక్ జిరాక్స్ కవులకు చేసేవారి ఆధార్ కార్డు, ఫోటో తీసుకొని వారి సచివాలయంలో ఉన్న వీఆర్వోలకు ఇచ్చి సాగు దృవీకరణ పత్రం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ కౌలుకు సాగు చేసే ప్రతి రైతుకు సాగు దృవీకరణ పత్రం అందేలాగా చూడాలని గ్రామ వ్యవసాయ సహాయకులకు సూచించారు. అంతేకాకుండా మండలంలోని ప్రతి ఒక్క కౌల రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకొని సాగు ధ్రువీకరణ పత్రం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తాసిల్దార్ ప్రసన్న, వీఆర్వోలు ఏఇవోలు, విఎఏలు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రవేశాలు లక్ష్యంగా పనిచేయాలి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విద్యా ప్రవేశం కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెంచడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషిచేయాలని ఎంఇఓ ఆర్.కొండారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని డిజిపేట జడ్పీహైస్కూలు, ప్రాథమిక పాఠశాల,యస్సి పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 1వ తరగతి



నుండి 8వ తరగతి వరకు అర్హత కలిగిన ప్రతివిద్యార్థి నూరుశాతం పాఠశాలలో ఉండాల్సిన భాధ్యత ఉపాధ్యాయులు తల్లిదండ్రులపై ఉన్నట్లు అదేవిధంగా 5వతరగతి పూర్తయిన ప్రతి విద్యార్థిని 6వతరగతిలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ప్రకటించిన విద్యాప్రవేశం కార్యక్రమాన్ని జూన్24వతేది నుండి జులై 25వ తేది వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టి గ్రామాల్లో ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి చేస్తున్న ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేయాలని విద్యార్థుల ప్రవేశానికి ప్రత్యేకచర్యలు తీసుకోవాలని విద్యాకిట్లు పంపిణీ త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌యం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ బహుమతులు పంపిణీ

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో ఉన్న జడ్పీ హైస్కూల్ నందు సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టెన్త్ క్లాసులో మొదటి, రెండవ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మొదటి బహుమతిగా రూ.10116లు, రెండవ బహుమతిగా రూ.5116లు అందజేశారు. మొదటి బహుమతి కోటు వెంకట కిరణ్ ప్రసాద్, రెండవ బహుమతి కరేటి రోహిత్ శివ కుమార్‌లు విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రిటైర్డ్ హెడ్ మాస్టర్ రామారావు,



మండల ఎంఈఓ వెంక రెడ్డి, ప్రస్తుత ఇన్చార్జి హెచ్‌ఎం నల్లూరి ఉమామహేశ్వరి, ఇంగ్లీష్ టీచర్ కె.చెంచయ్య, ఫణి, పద్మ కుమారి, సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శనగల వెంకటరమణ, వైస్ చైర్మన్‌లు పావులూరి నారాయణస్వామి చౌదరి, షేక్ హసీనా, జడ్పీ హైస్కూల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# 'మీకోసం' ప్రారంభం





- తొలి రోజు కలెక్టరేట్ 'మీ కోసం'లో బారులు తీరిన అర్జీదారులు
- 214 అర్జీలు స్వీకరణ
- పజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి
- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అధికార యంత్రాంగానికి ఆదేశం
- ఎన్నికల్లో ఉత్తమ పని తీరు చూపిన వారికి ప్రశంస పత్రాలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో నాణ్యత, సమయపాలన అతి ముఖ్యమని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్) అయిన 'మీకోసం' కార్యక్రమాన్ని సోమ వారం జిల్లావ్యాప్తంగా అన్ని మండల, డివిజన్ కార్యాల యాలతోపాటు జిల్లా స్థాయిలో కలెక్టరేట్లోనూ అధికా రులు నిర్వహించారు. ప్రకాశం భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, డి.ఆర్.ఓ ఆర్. శ్రీలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లోకేశ్వరరావు, మాధురి ప్రజల నుంచి ఫిర్యాదులు, విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 214 అర్జీలు వచ్చాయి. వీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను అప్పటికప్పుడే కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖల ఉన్నతాధికారులు తమ లాగిన్లోకి వచ్చిన అర్జీలను రెగ్యులర్‌గా పరిశీలిస్తూ, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా పిటిషన్ల పరిష్కారంలో సహేతుకత ముఖ్యమని ఆయన పునరుద్ఘాటించారు. స్థానిక సమస్యలను స్థానికంగానే పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆర్థికపరమైన, న్యాయపరమైన అంశాలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఎన్నికల విధుల నిర్వహణలో ఉత్తమ పనితీరు చూపిన అధికారులకు కలెక్టర్ ప్రసంశాపత్రాలు అందించారు.

## మాగుంట ను కలసిన మండల టీడీపీ నాయకులు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఒంగోలు యంపి మాగుంట శ్రీనివాస రెడ్డి ని టిడిపి నాయకులు కలిశారు. మాగుంట శ్రీనివాస రెడ్డి ప్రమాణ స్వీకారానికి ఢిల్లీ వెళ్లారు. ఐదో సారి యంపి గా ప్రమాణ స్వీకారం చేస్తున్న మాగుంట ను కలసి అభినందనలు తెలిపారు. అనంతరం మాగుంట కు పుష్ప గుచ్చం అందచేసి శాలువా తో సన్మా నించారు. మాగుంట ను బేతపూడి రామారావు, రాగిపిండి నాగేశ్వర రెడ్డి తదితరులు కలిశారు.

## స్మశానాలు, పోరంబోకు స్థలాలు
# పెత్తందారుల అక్రమాలపై అర్జీ

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టరేట్ నందు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ వేదికలో బాపట్ల జిల్లా చీరల మండలం దేవాంగపురి గ్రామపంచాయతీ నందు పంచాయతీ కార్యదర్శి, మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్ సహకారంతో ప్రభుత్వ భూములైన స్మశానం, కుందేరు పోరంబోకు మొదలైన భూములను బాగ పంపిణీ, లేఅవుట్లు వేయుట, అక్రమ రిజిస్ట్రేషన్ చేయుటకు సహకరించి ధ్రువీకరణ పత్రాలు మంజూరు సంబంధించి ఫిర్యాదు విచారించి క్రిమినల్ కేసు నమోదు చేసి చర్యలు గైకొనుట గురించి అర్జీ అందించారు చీరాల మండలం సాల్మన్ సెంటర్ పంచాయతీ కాపురస్తులు దాసరి ఇమ్మానియేల్ సామాజిక కార్యకర్త. బాపట్ల జిల్లా చీరాల మండలం దేవాంగ గుడి గ్రామపంచాయతీ పరిధిలోని చీరాల గ్రామ సర్వేనెంబర్ 550-11,1.47 సెంట్లు విస్తీర్ణం గల స్మశానం పోరంబోకు భూమి నందు ఒక సామాజిక వర్గంలోకి తగిన ఆర్థిక ప్రయోజనాలు పొందిన మీదట సుమారు 0.25 సెంట్లు గ్రామ కార్యదర్శి సర్వేయర్లు కలిసి అప్పటికే నిర్మించి ఉన్న గోడ సైతం



పడగొట్టించి గేటు ఏర్పాటు చేసి చుట్టూ మూడు అడుగులు ఎత్తువరకు గోడ నిర్మించి పైన చుట్టూ ఫినిషింగ్ ఏర్పాటు చేయించారు. నిర్మాణం పూర్తిగా సుప్రీంకోర్టు వారి ఉత్తర్వులు మేరకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వులకు జీవో ఎంఎస్ నెంబర్ 188, 12.07.2011 ను ధిక్కరించి ఏర్పాటు చేయడమే అవుతుంది ఆ ఉత్తర్వులు ప్రకారం ప్రభుత్వ భూములను కాపాడాల్సిన గ్రామ కార్యదర్శి పూర్తిగా ఉల్లంగించి అక్రమాలకు పాల్పడ్డారని తెలిపారు.

## ముఖ్యమంత్రిని కలిసిన
# ద్రావిడ దేశం కృష్ణారావు

ఒంగోలు, మేజర్‌న్యూస్: రెండు రోజుల పర్యటన కోసం ఆంధ్రప్రదేశ్ వచ్చిన పద్మశ్రీ సంతోష్ యాదవ్ ఆదివారం ఒంగోలులో కార్యక్రమం అయిన తర్వాత ఈరోజు విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి కార్యాలయంలో కలిసి నాలుగో సారి ముఖ్యమంత్రిగా పదవి ప్రమాణం చేసిన సందర్భంగా అభినందనలు తెలియజేశారు. జై శ్రీకృష్ణ బీసీ సమితి వ్యవస్థాపకులు కృష్ణారావు కూడా ముఖ్యమంత్రిని కలిసి అభినందనలు తెలియజేశారు. సంతోష్ యాదవ్, ద్రావిడ దేశం కృష్ణారావు విజయవాడ వచ్చి అభినందనలు తెలియజేసినందుకు ముఖ్యమంత్రి తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.



# ఎంపీపీ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన గొట్టిముక్కల రిబ్కమ్మ

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల పరిషత్ అధ్యక్షురాలుగా ప్రస్తుత ఇన్చార్జి బాధ్యతలుగా గొట్టిముక్కల రిబ్కా చేపట్టారు. త్రిపురాంతకం మండల పరిషత్తు పరిధిలోని 18 ఎంపీటీసీ సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. స్థానికంగా ఎంపీపీ పదవికి మాజీ ఎంపీపీ ఆళ్ల ఆంజనేయ రెడ్డి, వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకుడు కోట్ల సుబ్బారెడ్డిలు ఎంపీపీ పదవికి పోటీపడ్డారు. పోటీపడ్డ నేపథ్యంలో అధికారంలో ఉన్న మండల పార్టీ నాయకులు ఎంపీపీ పదవి విషయాలు ఆంజనేయ రెడ్డికే ఎంపీటీసీ సభ్యులు మండల ప్రజలు మొగ్గుచూపినట్లు సమాచారం. వైకాపా అధికారంలో ఉన్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూల సురేష్ మండలంలో అధికార పార్టీ నాయకులకు ఆధిపత్యం కోసం వర్గ రాజకీయాలు ఏర్పడితే పార్టీ దెబ్బతింటుందని సుబ్బారెడ్డి, ఆంజనేయ రెడ్డిలు ఎంపీపీ పదవికి రెండున్నర సంవత్సరాలు ముందుగా కోట్ల సుబ్బారెడ్డి ఆ తర్వాత ఆళ్ల ఆంజనేయ రెడ్డిలు మండల పరిషత్ అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టే విధంగా రాజీ



ఒప్పందాన్ని ఆ క్రమంలో మండలానికి ఇద్దరిని మండల ఉపాధ్యక్షులుగా మండల ఉపాధ్యక్షులుగా ఎంపిక చేశారు. ఆంజనేయ రెడ్డి భార్య సోమేపల్లి ఎంపీటీసీ సభ్యురాలు ఆళ్ల సుబ్బమ్మను ఒకటవ ఉపాధ్యక్షురాలుగా, రెండవ ఉపాధ్యక్షురాలుగా త్రిపురాంతకం ఎంపీటీసీ సభ్యురాలు గొట్టిముక్కల రిబకమ్మను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఇదే క్రమంలో రెండున్నర సంవత్సరం కోట్ల సుబ్బారెడ్డి పదవి బాధ్యతలు ముగిసిపోతున్నసమయంలోనే సార్వత్రిక ఎన్నికలు వచ్చాయి. ఎన్నికల అనంతరం అధికార పార్టీ ఓటమిపాలైంది. వైకాపా అధికారంలో లేకున్నా మండల అధ్యక్షురాలుగా పదవి బాధ్యతలు చేపట్టేందుకు సుబ్బారెడ్డితో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం సుబ్బారెడ్డిచే రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో రెండవ ఉపాధ్యక్షురాలుగా ఉన్న రిబపకమ్మను తాత్కాలిక మండల పరిషత్ అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టే విధంగా కలెక్టర్ చేత తెలుగుదేశం నేతలు ఆదేశాలు జారీ చేశారు. దీంతో రెండు రోజులు గడిచినప్పటికీ రిబకమ్మ పదవి బాధ్యతలు చేపట్టారు. ఇది ఇలా ఉంటే ఆంజనేయ రెడ్డి పోటీగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే కొందరు కలిసి ఎంపీపీ పదవి పొందినందుకు ఎంపీటీసీ సభ్యులను కొనుగోలు చేసి అధికార పదవి బాధ్యతలు పొందాలని సరికొత్త వ్యూహంతో అడుగులు వేస్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనప్పటికీ ఒప్పందం ప్రకారం ఆళ్ల సుబ్బమ్మ మండల పరిషత్తు అధ్యక్షురాలుగా బాధ్యతలు స్వీకరించాల్సి ఉండగా ఒకే పార్టీలో వారికి ప్రత్యర్థులుగా రాజకీయ ఎత్తుగడలను నడపడం వల్ల త్రిపురాంతకం మండలంలో రాజకీయం వేడెక్కింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం లేనందున కూడా ఇలాంటి పరిస్థితి ఏర్పడటం కొంతమేర పార్టీకి నష్టం వాటిల్లి పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ విషయంలో అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రిబకమ్మ ఎన్ని రోజులు ఎన్ని రోజులు బాధ్యతలు నిర్వహిస్తారోవేచి చూడాలి మరి.